

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 246 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం, 05, ఆగస్టు 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




రైస్ మిల్లర్ల అక్రమాలపై పెరుగుతున్న ఆరోపణలు

పౌర సరఫరాల శాఖలో పర్యవేక్షణ లోపమా..?

# బియ్యం.. బకాసురులు!



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు,కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్) నిర్వహణపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రైతుల నుంచి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు అప్పగించిన అనంతరం, నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి బియ్యాన్ని అందించాల్సి ఉన్నప్పటికీ, అనేక మిల్లులు సీఎంఆర్ బకాయిలను కొనసాగిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బకాయిల కారణంగా ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో రేషన్ బియ్యం అక్రమ రీ-సైక్లింగ్, తనిఖీల్లో నిర్లక్ష్యం, సంబంధిత అధికారుల పర్యవేక్షణపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు అప్పగించి, మిల్లింగ్ అనంతరం కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్)ను నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి లేదా ఆహార సంస్థలకు అందించాలని నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. అయితే కొంతమంది మిల్లులు గడువు దాటినా సీఎంఆర్‌ను పూర్తిగా అందించకుండా బకాయిలను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ బకాయిలు పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యాన్ని మధ్యవర్తుల ద్వారా తక్కువ ధరకు కొనుగోలు చేసి,తిరిగి మిల్లింగ్ చేసి ప్రభుత్వానికే సీఎంఆర్‌గా విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే ప్రభుత్వ ఖజానాతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థ విశ్వసనీయతకూ తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రైస్ మిల్లుల్లో నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, సీఎంఆర్ సరఫరాపై నిరంతర తనిఖీలు జరగాల్సి ఉన్నప్పటికీ, అక్రమాలను పూర్తిస్థాయిలో అరికట్టలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. పర్యవేక్షణ వ్యవస్థ మరింత కట్టుదిట్టంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. సీఎంఆర్ బకాయిలు, రేషన్ బియ్యం అక్రమ రీ-సైక్లింగ్ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ప్రత్యేక కథనం త్వరలోద.. సివిల్ సప్లైలో ఆ నలుగురు

## పోలీస్ నియామకాలను పారదర్శకంగా నిర్వహించాలి: సీఎం రేవంత్ రెడ్డి

7,437 పోస్టుల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

ప్రశ్నపత్రాల నుంచి ఫలితాల వరకు పకడ్బందీ చర్యలకు ఆదేశం

కోచింగ్ సెంటర్లు, సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా

దుష్ప్రచారం, మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

పరీక్షా కేంద్రాల్లో భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని సూచన

ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



2

## నటి త్రిషపై వివాదాస్పద వ్యాఖ్యలు..

ఉదయనిధి స్టాలిన్‌పై కేసు నమోదు

కావేరీ నిరసన సభలో వ్యాఖ్యలతో దుమారం

మహిళా కమిషన్‌కు ఫిర్యాదు.. రాజకీయంగా వేడెక్కిన తమిళనాడు



3

## వరంగల్ వైద్య సదుపాయాలకు పెద్దపీటవేస్తం

హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తాం. మంత్రి దామోదరను కలిసిన వరంగల్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు.



2

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాధితుడికి న్యాయం చేయాలి: డాక్టర్ బరిగెల శివ

నిమ్స్ ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించి, జిల్లా ఎస్పీ, డీఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్

2



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# జ్యోత్స్నకు ఉద్యోగ అవకాశం కల్పించాలి: కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు పార్ట్‌టైం అధ్యాపకుల వినతి

**వరంగల్, 4 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగానికి చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకుడు డాక్టర్ వంటేరు రవీందర్ ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవడంతో పాటు, ఆయన భార్య డాక్టర్ జ్యోత్స్నకు విశ్వవిద్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై. రాంబాబు ఆధ్వర్యంలో పార్ట్‌టైం అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ, డాక్టర్ రవీందర్ మరణంతో ఆయన కుటుంబం ఆధారాన్ని కోల్పోయిందని, మానవతా దృక్పథంతో విశ్వవిద్యాలయం స్పందించాలని కోరారు. కామర్స్ విభాగంలోనే పార్ట్‌టైం అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ జ్యోత్స్నకు పీహెచ్‌డీతో పాటు నెట్, సెట్ అర్హతలు, సుదీర్ఘ బోధనా అనుభవం ఉన్నందున, ఆమెకు శాశ్వత ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మరణించిన కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకుల కుటుంబాలకు ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయం నుంచి తగిన సహాయం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలతో పనిచేయడం వల్ల అధ్యాపకులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇటువంటి పరిస్థితులు వారి ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకుల సంక్షేమంపై ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నిబంధనలతో పాటు మానవతా కోణాన్ని పరిగణనలోకి తీసుకుని డాక్టర్ రవీందర్ విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను గుర్తించి ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని, డాక్టర్ జ్యోత్స్నకు తగిన ఉద్యోగ అవకాశం కల్పించాలని సంఘం డిమాండ్ చేసింది.



వినతిపత్రాన్ని స్వీకరించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం స్పందిస్తూ, పార్ట్‌టైం అధ్యాపకుల విజ్ఞప్తిని ఉపకులపతి మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ రవీందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ నరేందర్, డాక్టర్ విజయ, డాక్టర్ కవిత, డాక్టర్ నివాస్, డాక్టర్ సుధాకర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలీస్ నియామకాలను పారదర్శకంగా నిర్వహించాలి: సీఎం రేవంత్ రెడ్డి



**హైద్రాబాద్, 4 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల నియామక ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదలైన పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ప్రకారం 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియపై నిఘా వర్గాలు అందించిన సమాచారాన్ని సమీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి అత్యవసర సమావేశం నిర్వహించారు. నియామక ప్రక్రియకు భంగం కలిగించే ఉద్దేశంతో కొన్ని రాజకీయ పార్టీలు, ఇతర స్వార్థపర శక్తులు వివిధ ప్రయత్నాలు చేస్తున్నట్లు నిఘా వర్గాలు నివేదించిన నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు ప్రభుత్వ, పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలు లేదా లోపాలకు అవకాశం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణా నుంచి పరీక్షల నిర్వహణ వరకు ప్రతి దశలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల భద్రతను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే నియామక పరీక్షలపై సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసాలకు పాల్పడే దళారులు, నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగం ప్రత్యేక నిఘా పెట్టాలని సీఎం ఆదేశించారు. పరీక్షల ప్రక్రియ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ విభాగాలు పూర్తి అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జ్యోత్స్నకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

### కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు పార్ట్‌టైం అధ్యాపకుల వినతి



**వరంగల్, 4 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగానికి చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకుడు డాక్టర్ వంటేరు రవీందర్ ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవడంతో పాటు, ఆయన భార్య డాక్టర్ జ్యోత్స్నకు విశ్వవిద్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై. రాంబాబు ఆధ్వర్యంలో పార్ట్‌టైం అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ, డాక్టర్ రవీందర్ మరణంతో ఆయన కుటుంబం ఆధారాన్ని కోల్పోయిందని, మానవతా దృక్పథంతో విశ్వవిద్యాలయం స్పందించాలని కోరారు. కామర్స్ విభాగంలోనే పార్ట్‌టైం అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ జ్యోత్స్నకు పీహెచ్‌డీతో పాటు నెట్, సెట్ అర్హతలు, సుదీర్ఘ బోధనా అనుభవం ఉన్నందున, ఆమెకు శాశ్వత ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మరణించిన కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకుల కుటుంబాలకు ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయం నుంచి తగిన సహాయం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలతో పనిచేయడం వల్ల అధ్యాపకులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇటువంటి పరిస్థితులు వారి ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకుల సంక్షేమంపై ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నిబంధనలతో పాటు మానవతా కోణాన్ని పరిగణనలోకి తీసుకుని డాక్టర్ రవీందర్ విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను గుర్తించి ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని, డాక్టర్ జ్యోత్స్నకు తగిన ఉద్యోగ అవకాశం కల్పించాలని సంఘం డిమాండ్ చేసింది. వినతిపత్రాన్ని స్వీకరించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం స్పందిస్తూ, పార్ట్‌టైం అధ్యాపకుల విజ్ఞప్తిని ఉపకులపతి మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ రవీందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ నరేందర్, డాక్టర్ విజయ, డాక్టర్ కవిత, డాక్టర్ నివాస్, డాక్టర్ సుధాకర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యా దానం దైవసేవతో సమానం: డాక్టర్ అనితా రెడ్డి

### అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ





**హన్మకొండ, 4 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

విద్యా దానం దైవసేవతో సమానమని, పేదరికం ఎప్పుడూ విద్యకు అడ్డంకి కాకూడదని కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్‌పర్సన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని వేలంగిని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేలా చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడంతో పాటు, వారి విద్యాభ్యాసం కోసం ఫీజులు కూడా చెల్లిస్తూ సహాయం చేస్తున్నామని చెప్పారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న డాక్టర్ అనితా రెడ్డి, ఒక విద్యార్థి చదువుకు చేయూతనివ్వడం అంటే ఒక కుటుంబ భవిష్యత్తును తీర్చిదిద్దడమేనని అన్నారు. “విద్యా దానం మహాదానం” అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమకు తోచిన మేరకు పేద విద్యార్థుల చదువుకు సహకరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని చెప్పారు. విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా అభ్యసించాలని, విద్య విజ్ఞానాన్ని మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా ఉన్నత స్థాయికి చేర్చే శక్తి కలిగి ఉందని వివరించారు. బడి వయస్సులో ఉన్న ప్రతి చిన్నారి తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపేందర్ రెడ్డి, రాఘవ టీచర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్) :**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను నిర్వహించారు. కొలనూర్, నాంసానిపల్లి, గోపరపల్లి, హరిపురం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు తెలియజేశారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమని తెలిపారు. పిల్లలకు అక్షర అభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను చేశారు. ఆయా గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాధితుడికి న్యాయం చేయాలి: డాక్టర్ బరిగెల శివ

### నిమ్స్ ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించి, జిల్లా ఎస్పీ, డీఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్



**హైద్రాబాద్, 4 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రాంతానికి చెందిన మురికిపూడి వీరరాజు (బాబాయ్) అనే బాధితుడికి చట్టపరంగా పూర్తి న్యాయం చేయాలని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ప్రభుత్వ అధికారులను కోరారు. బాధితుడు చేసిన ఆరోపణలను నిష్పాక్షికంగా విచారించి, వాస్తవాలను వెలికితీసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధితుడు మురికిపూడి వీరరాజు తెలిపిన వివరాల ప్రకారం, కాపుల శ్రీనివాస్ (చిన్న యేసు) అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ తన వద్ద నుంచి పలుమార్లు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. తాను సుమారు రెండు దశాబ్దాలుగా పుల్కాలు, చపాతీలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సాధారణ వ్యక్తినని, తన కష్టార్జిత సంపాదనను వివిధ కారణాలు చెబుతూ తీసుకున్నారని వాపోయారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రస్తుతం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరరాజు పరిస్థితి గురించి తెలుసుకున్న డాక్టర్ బరిగెల శివ వెంటనే ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితుడి నుంచి తెలుసుకున్నారు. బాధితుడికి ధైర్యం చెప్పిన డాక్టర్ బరిగెల శివ, చట్టం తన పని చేస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం డాక్టర్ బరిగెల శివ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ, సంబంధిత డీఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, కేసులో ఉన్న అన్ని అంశాలను నిష్పాక్షికంగా పరిశీలించి బాధితుడికి చట్టపరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీ కేసును పూర్తిస్థాయిలో పరిశీలించి, అందుబాటులో ఉన్న ఆధారాలు, వాస్తవాలు మరియు చట్టపరమైన అంశాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని, ఎవరికీ అన్యాయం జరగకుండా నిష్పాక్షికంగా విచారణ కొనసాగిస్తామని హామీ ఇచ్చినట్లు డాక్టర్ బరిగెల శివ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ, చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని, ఏ వ్యక్తి ఎంతటి హోదాలో ఉన్నా చట్టానికి అతీతుడు కాదన్నారు. బాధితులు ధైర్యం కోల్పోకుండా న్యాయం కోసం ముందుకు రావాలని సూచించారు. పోలీసులు వాస్తవాలను వెలికితీసి, పూర్తి స్థాయి విచారణ అనంతరం బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీ సానుకూలంగా స్పందించి నిష్పాక్షిక విచారణకు హామీ ఇవ్వడం అభినందనీయమని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ఈ కేసులో వాస్తవాలు వెలుగులోకి వచ్చి బాధితుడికి న్యాయం జరగడంతో పాటు, సమాజానికి కూడా సరైన సందేశం వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్. రాజు కూడా డాక్టర్ బరిగెల శివతో కలిసి బాధితుడిని పరామర్శించి, ఆయనకు ధైర్యం చెప్పారు.

## నిండుకుండలా పోచారం ప్రాజెక్ట్

నిజామాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్): నాగిరెడ్డి పేట మండలంలోని పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుకుని పొంగిపొర్లుతోంది. సోమవారం సాయంత్రానికి 1.575 టీఎంసీ ఉండినది. సోమవారం సాయంత్రం ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో ప్రాజెక్టులోకి వరద పెద్ద ఎత్తున ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 8 గంటల నుండి పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుకొని పొంగిపొర్లడం ప్రారంభించింది. ప్రాజెక్టు కెపాసిటీ 1.820 టీఎంసీ ఉండగా మంగళవారం ఉదయం నాటికి పూర్తి స్థాయిలో నిండుతోంది. ఎక్కువ ప్రాంతాల నుండి 8292 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి రావడంతో ప్రాజెక్టు భారీగా పొంగిపొర్లుతోంది.

# ప్రియుడి మోజులో భర్త,అత్త హత్యకు కుట్ర..!

**కూరలో గడ్డి మందు కలిపిన వివాహిత..ఇద్దరూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు**

నిజామాబాద్(జై భీమ్ న్యూస్)

నిజామాబాద్ జిల్లా, మోపాల్ మండలం వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నారని భావించి భర్త, అత్తను హత్య చేయాలని ఓ మహిళ కుట్ర పన్నిన ఘటన నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం మదక్‌పల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సోని (33) అనే మహిళ తన భర్త భూమయ్య, అత్త భూదేవ్వతో కలిసి నివాసముంటోంది. ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా, సోని మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తన సంబంధానికి భర్త,అత్త అడ్డుగా ఉన్నారని భావించిన సోని వారిని హత్య చేయాలని పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఇంట్లో వండిన కూరలో గడ్డి మందు కలిపి భర్త, అత్తకు భోజనంగా వడ్డించినట్లు విచారణలో వెల్లడైంది. భోజనం చేసిన కొద్దిసేపటికే భూదేవ్వకు తీవ్ర వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. భూమయ్యకు తల తిరగడంతో తన ఆరోగ్యం విషమంగా ఉందని స్థానికులకు తెలిపాడు. అప్రమత్తమైన గ్రామస్తులు వెంటనే ఇద్దరినీ ఆస్పత్రికి తరలించగా, సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితురాలు సోనిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.




# నటి త్రిషపై వివాదాస్పద వ్యాఖ్యలు..

**ఉదయనిధి స్టాలిన్‌పై కేసు నమోదు**
**కావేరీ నిరసన సభలో వ్యాఖ్యలతో దుమారం**
**మహిళా కమిషన్‌కు ఫిర్యాదు.. రాజకీయంగా వేడెక్కిన తమిళనాడు**

చెన్నై(జై భీమ్ న్యూస్)

తమిళనాడు రాజకీయాల్లో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. కావేరీ జలాల సమస్యపై నిర్వహించిన నిరసన సభలో ప్రసంగిస్తున్న సందర్భంగా నటి త్రిష పేరును ప్రస్తావిస్తూ ఆయన చేసినట్లు ప్రచారంలోకి వచ్చిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై థలపతి విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ, బీజేపీ సహా పలువురు రాజకీయ నాయకులు తీవ్రంగా స్పందించారు. మహిళలను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఉదయనిధి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వివాదం చెలరేగిన అనంతరం ఉదయనిధి స్టాలిన్ స్పందిస్తూ, తాను నటి త్రిషను ఉద్దేశించి మాట్లాడలేదని, కావేరీ అంశాన్నే ప్రస్తావించానని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ సోషల్ మీడియాలో ఈ వ్యవహారం పెద్ద చర్చకు దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భద్రతను పెంచారు. ఉదయనిధి నివాసం వద్ద నిరసనలు వ్యక్తం కావడంతో పోలీసులు జోక్యం చేసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు అయినట్లు సమాచారం. మరోవైపు, అరెస్ట్ అవకాశాల నేపథ్యంలో ఉదయనిధి ముందస్తు బెయిల్ కోసం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతుండగా, తమిళనాడు రాజకీయాల్లో ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# వర్షంలో ప్రజలకు సేవలందించిన పోలీసులు

**సకాలంలో స్పందించన వారికి సిపి సత్కారం**

నిజామాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):

ప్రజాసేవే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు సేవలందించిన ఆరో టౌన్ పోలీసు సిబ్బందిని సీపీ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారి పై భారీగా వరద నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో టౌన్-6 ఎస్ఐ కే సందీప్ ఆదేశాలతో ఏఎస్ఐ జక్రయ్య, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా హుటాహుటిన స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను సమర్థవంతంగా నియత్రించినట్లుగా సీపీ పేర్కొన్నారు. భారీ వర్షం నీరు కారణంగా డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో వరద నీటి ప్రవాహం రోడ్డుపై నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా దాన్ని గమనించిన పోలీస్ సిబ్బంది , సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి జేసీబీల సహాయంతో ఉదయం నుండి సాయంత్రం వరకు డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయించినట్లు చెప్పారు. దీంతో రహదారిపై రాకపోకలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యంత అంకితభావంతో విధులు నిర్వహించిన 6 టౌన్ పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శాలువాలతో ప్రత్యేకంగా సత్కరించి, అభినందిస్తూ ప్రశంసించారు. ఇదే సేవాస్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఆరవ టౌన్ ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు మిల్లులో తనిఖీలు

జగిత్యాల,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్): జగిత్యాల జిల్లా మొగిలిపేట గ్రామంలోని ఏఆర్ఎస్ రైస్ మిల్లును రాష్ట్ర విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వలు, మిల్లులోని సంబంధిత రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీలపై ఇంకా పూర్తిగా సమాచారం రావాల్సి ఉంది. మిల్లు సంబంధించిన రికార్డులను తనీకి వచ్చిన అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

# ఇవిఎం గోడౌన్లు తనిఖీ చేసిన కలెక్టర్

జగిత్యాల,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):

సాధారణ తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జగిత్యాల కలెక్టర్ బీ సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్‌లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదాంను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బీ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతీనెల ఈవీఎంలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. గోడౌన్లోని యంత్రాల భద్రత, సీసీ కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ బీ ఎస్ లత, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ బాలికల ఫుడ్ పాయిజన్ ఘటనపై మానవ హక్కుల కమిషన్ సీరియస్

**వర్ధన్నపేట వసతి గృహ ఘటనపై స్వయంచాలకంగా కేసు నమోదు**
**27 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై స్పందన**
**సమగ్ర నివేదిక ఇవ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఆదేశం**
**సెప్టెంబర్ 7లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం**

వరంగల్(జై భీమ్ న్యూస్)

వర్ధన్నపేటలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో కలుషిత ఆహారం తీసుకోవడంతో 27 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై కమిషన్ స్వయంచాలకంగా కేసు నమోదు చేసింది. కమిషన్ అధ్యక్షురాలు డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఈ వ్యవహారాన్ని విచారణకు స్వీకరించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, విద్యార్థినుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారికి అందించిన వైద్య చికిత్స, వసతి గృహంలోని ఆహార నాణ్యత, పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిస్థితులు, బాధ్యులపై తీసుకున్న చర్యలు, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చేపట్టిన నివారణ చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌ను మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. కేసు తదుపరి విచారణను 2026 సెప్టెంబర్ 7కు వాయిదా వేసింది.


2026-08-04
https://epaper.jaibheemtv.com/

వర్ధన్నపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ కలకలం


25 మంది విద్యార్థులు అస్వస్థత.. ఆసుపత్రిలో చికిత్స



జై భీమ్ ఎఫెక్ట్

వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజనింగ్ ఘటన కలకలం రేపింది. పాఠశాలలో భోజనం చేసిన అనంతరం సుమారు 25 మంది విద్యార్థులు వాంతులు, వికారం, కడుపునొప్పి వంటి లక్షణాలతో అస్వస్థతకు గురయ్యారు. అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది వెంటనే వారిని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ప్రస్తుతం వారంతా చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఘటన విషయం తెలుసుకున్న అధికారులు ఆసుపత్రికి చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ ప్రారంభించారు. విద్యార్థులకు అందించిన ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, ఆహార నిల్వ విధానాలపై దర్యాప్తు చేపట్టారు. అవసరమైన ఆహార నమూనాలను సేకరించి పరీక్షలకు పంపినట్లు తెలిసింది. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


# సామాన్యుల హక్కుల రక్షణకు ఆయువుపట్టు ఆర్టిఐ



**ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని ఎండగడుతుంది.**
**సమాచార హక్కు చట్టం రాష్ట్రవ్యాప్తంగా సత్ఫలితాలను ఇస్తుంది.**
**ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నదే ఆర్టిఐ.**
**విధుల దుర్వినియోగాన్ని నిలువుటద్దంలా చూపిస్తుంది**
**తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశల భూపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బరిగెల శివ.**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్

సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడుతుందని డాక్టర్ బరిగెల శివ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇంతటి నిగూఢమైన సమాచారాన్నైనా సునాయాసంగా కనుగొనడానికి సామాన్య ప్రజలకు ఆయుధంలాగా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశల భూపాల్ ని వారి కమిషనర్ కార్యాలయంలో జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాన్ని అందజేసి,శాలువాతో ఆత్మీయంగా సన్మానించి గౌరవం తెలియజేశారు. అనంతరం దేశల భూపాల్ తో సమాచార హక్కు చట్టం,పారదర్శక పాలన, ప్రజలకు సమాచార హక్కు కల్పన వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేస్తూ ఆత్మీయంగా సమయాన్ని గడిపారు.ఈ సందర్భంగా దేశల భూపాల్ సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ ఆక్ట్) పుస్తకాన్ని డాక్టర్ బరిగెల శివకు ప్రతినిధి బృందానికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్ఎస్ రాజ్, ఏరోళ్ల భూపాల్, మందపురం వెంకటేష్ పాల్గొని దేశల భూపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




# వరంగల్ వైద్య సదుపాయాలకు పెద్దపీటవేస్తం

**హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తాం.**
**మంత్రి దామోదరను కలిసిన వరంగల్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు.**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

రాష్ట్రంలో ఎంఎన్‌జే తర్వాత, రెండో అతిపెద్ద ప్రభుత్వ కేన్సర్ హాస్పిటల్‌ను వరంగల్‌లో ఏర్పాటు చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక కేన్సర్ వైద్య సేవలను అందించే విధంగా వరంగల్ రీజనల్ కేన్సర్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఈ ఏడాది చివరికల్లా అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష చేశారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, ఆయా జిల్లాల ఆరోగ్యశాఖ అధికారులు, హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు. ఆయా జిల్లాల్లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. తమ నియోజకవర్గాల్లోని హాస్పిటళ్లలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, హాస్పిటళ్ల బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను ఎమ్మెల్యేలు మంత్రికి వివరించారు. ఎమ్మెల్యేల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని, వారు పేర్కొన్న సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఎంజీఎం హాస్పిటల్‌లో ప్రస్తుతం 29 స్పెషాలిటీల్లో వైద్య సేవలు అందిస్తుండగా, మరో 9 సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన చర్యలు వెంటనే ప్రారంభించాలని హెల్త్ సెక్రటరీకి మంత్రి సూచించారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు అన్నిరకాల వైద్య సేవలు అందించే హబ్‌గా వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. నిమ్స్ తరహాలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఎల్‌వోసీలు (ఎల్‌ఓసిలు) మంజూరు చేస్తామని, అత్యాధునిక పరికరాలు, అవసరమైన వైద్య నిపుణులు, సిబ్బందితో పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జనగామ, నర్సంపేట జనరల్ హాస్పిటళ్లు, మెడికల్ కాలేజీలను మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. హన్మకొండలో ఐవీఎఫ్ సెంటర్‌తో పాటు డ్రగ్ అండ్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. రీజనల్ ఐ హాస్పిటల్‌లో అత్యాధునిక కంటి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఎంజీఎం హాస్పిటల్‌కు అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా నియమిస్తామని ప్రకటించారు. పరకాల, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్, బచ్చన్నపేట, పాలకుర్తి, కమలాపూర్ ప్రాంతాలకు ఇప్పటికే డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని, అవసరమైన మౌలిక వసతులు పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటళ్ల పనితీరును మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించాలని ఎమ్మెల్యేలు చేసిన ప్రతిపాదనను పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల అవసరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ప్రభుత్వ హాస్పిటళ్లను అన్ని విధాలుగా బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు జిల్లా స్థాయిలోనే అందేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని మంత్రి స్పష్టం చేశారు. హెచ్ఆర్, మౌలిక వసతులు, అత్యాధునిక వైద్య పరికరాలు, మెడిసిన్, డయాగ్నస్టిక్ సేవలను అన్ని ప్రభుత్వ హాస్పిటళ్లలో బలోపేతం చేస్తున్నామని తెలిపారు. జిల్లా హాస్పిటళ్లు బలోపేతం కావడం వల్ల హైదరాబాద్‌లోని నిమ్స్, గాంధీ, ఉస్మానియా వంటి ప్రధాన హాస్పిటళ్లపై రోగుల ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ప్రతి గింజ ప్రజల ఆస్తే..





### డిఫాల్ట్ మిల్లర్ల నుంచి ప్రతి రూపాయి, ప్రతి గింజను వసూలు చేస్తాం

### దశాబ్ద కాలం సీఎంఆర్ వ్యవస్థపై సమగ్ర ఆడిట్‌కు ఉత్తమ్ ఆదేశం

### డిఫాల్ట్ మిల్లర్లపై ఉక్కుపాదం నిజాయితీ మిల్లర్లకు పూర్తి రక్షణ

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ ఆగస్టు 4:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన తరువాత తొలిసారిగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవస్థపై గత పది నుంచి పన్నెండు సంవత్సరాల కార్యకలాపాలపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ధాన్యం సేకరణ నుంచి బియ్యం అప్పగింత వరకు జరిగిన ప్రతి లావాదేవీ, మిల్లర్ల వారీగా డిఫాల్ట్‌లు, పెండింగ్ బకాయిలు, రికవరీలు, విజిలెన్స్ దర్యాప్తులు, న్యాయపరమైన చర్యలు, అమలు వ్యవస్థలను క్షుణ్ణంగా సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి లోపాలకు తావులేకుండా సమగ్ర సంస్కరణలు చేపట్టాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంత్రి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో గత దశాబ్దకాలంగా జరిగిన ధాన్యం సేకరణ, సీఎంఆర్ బకాయిలు, ఎఫ్‌సీఐకి అప్పగించిన బియ్యం, జిల్లాల వారీగా, మిల్లర్ల వారీగా పెండింగ్ డిఫాల్ట్‌లు, రికవరీల పురోగతి, విజిలెన్స్ కేసులు, న్యాయపరమైన చర్యలను విస్తృతంగా సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం శిక్షలు విధించడం మాత్రమే కాదని, ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన ప్రభుత్వ ధాన్యాన్ని, ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయిని పూర్తిగా తిరిగి రాబట్టడమేనని స్పష్టం చేశారు. అధికారులు వివరించిన మేరకు పెండింగ్ బకాయిల్లో ఎక్కువ భాగం గత ప్రభుత్వాల కాలంలో పేరుకుపోయినవేనని, ప్రస్తుతం వాటి రికవరీకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. నగదు రూపంలో చెల్లింపులు, ధాన్యం తిరిగి అప్పగింత, నాణ్యమైన బియ్యం సరఫరా వంటి అన్ని మార్గాల ద్వారా గరిష్ఠ స్థాయిలో రికవరీలు సాధించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.డిఫాల్ట్ మిల్లర్లకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన పరిమిత గడువు కారణంగా ఇప్పటికే గణనీయమైన రికవరీలు జరిగాయని అధికారులు తెలిపారు. మిగిలిన ప్రతి కేసుపై మిల్లర్ వారీగా గడువు నిర్ధారించి ప్రత్యేక రికవరీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

**"ప్రతి గింజ ప్రభుత్వ ఆస్తే"**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కింద కొనుగోలు చేసే ప్రతి ధాన్యం గింజ వెనుక తెలంగాణ రైతు చెమటతో పాటు ప్రజల సొమ్ము ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం ఎంపిక చేసిన రైస్ మిల్లర్లకు అప్పగిస్తుందని, వారు ఒప్పందం ప్రకారం నిర్దేశిత పరిమాణం, నాణ్యతతో బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సిన బాధ్యత కలిగి ఉంటారని గుర్తు చేశారు. "మిల్లర్‌కు అప్పగించే ప్రతి బస్తా ధాన్యం ప్రభుత్వ ఆస్తి. అది ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తి. అందులో ఒక్క గింజ దారి మళ్లినా అది తెలంగాణ ప్రజలకు నష్టం. ప్రభుత్వానికి రావలసిన ఒక్క టన్ను బియ్యం తగ్గినా ప్రజా పంపిణీ వ్యవస్థ బలహీనపడుతుంది," అని మంత్రి ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలోని అత్యధిక మంది రైస్ మిల్లర్లు నిజాయితీగా ప్రభుత్వంతో కలిసి పనిచేశారని, అయితే కొద్దిమంది మాత్రమే బియ్యం అప్పగింతలో జాప్యం చేయడం, ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లించడం, ఒప్పందాలను ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు.

**విజిలెన్స్ దాడులు కొనసాగుతాయి**

సమావేశంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ డి.ఎస్. చౌహాన్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ప్రభుత్వ ధాన్యంపై నిర్వహించిన తనిఖీలు, దాడులు, నమోదు చేసిన క్రిమినల్ కేసులు, రికవరీలు, న్యాయపరమైన చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించారు.రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లుల్లో భౌతిక తనిఖీలు, స్టాక్‌ల ధృవీకరణ, స్టాక్ రిజిస్టర్ల పరిశీలన, కొనుగోలు రికార్డులతో సరిపోల్చడం, ప్రభుత్వ ధాన్యం లేదా బియ్యం అక్రమ మళ్లింపులపై లోతైన విచారణ కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించింది.మోసం, ప్రభుత్వ ఆస్తి దుర్వినియోగం, నమ్మకద్రోహం వంటి నేరాలకు ఆధారాలు లభించిన ప్రతి సందర్భంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, పదేపదే డిఫాల్ట్ చేస్తున్న మిల్లర్లపై బ్లాక్‌లిస్టింగ్ సహా కఠిన పరిపాలనా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

**సీఎంఆర్ వ్యవస్థలో సమూల సంస్కరణలు**

గత డిఫాల్ట్‌ల సమీక్షతో పాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా సీఎంఆర్ నియంత్రణ ఉత్తర్వులను పూర్తిగా సవరించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఒప్పంద నిబంధనలను మరింత కఠినతరం చేయడం, బ్యాంకు గ్యారంటీలను బలోపేతం చేయడం, డిఫాల్ట్‌లపై కఠిన శిక్షలు, అమలు వ్యవస్థను మరింత సమర్థవంతంగా రూపొందించడం వంటి అంశాలను కొత్త విధానంలో చేర్చనున్నారు. పెండింగ్ రికవరీలు, ఆస్తుల జప్తు, బ్యాంకు గ్యారంటీల అమలు, సివిల్, క్రిమినల్ కేసుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించి, రికవరీలకు అడ్డంకిగా ఉన్న ప్రతి పరిపాలనా అవరోధాన్ని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

**సాంకేతికతతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ**

భవిష్యత్తులో ఒక్క గింజ కూడా దారి మళ్లకుండా సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను ప్రవేశపెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. దీనిలో క్యూఆర్ కోడ్‌తో గన్నీ సంచులు, జీపీఎస్ ఆధారిత వాహన ట్రాకింగ్, జియో ట్యాగ్ తనిఖీలు, రియల్ టైమ్ స్టాక్ రీకన్సిలియేషన్, ప్రొక్యూర్‌మెంట్--మిల్లింగ్--ఎఫ్‌సీఐ డేటాబేస్‌ల అనుసంధానం, ఎర్లీ వార్నింగ్ వ్యవస్థ, రిస్క్ ఆధారిత మిల్లుల ఆడిట్లు వంటి ఆధునిక వ్యవస్థలను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

**రైతులకు, నిజాయితీ మిల్లర్లకు పూర్తి భరోసా**

డిఫాల్ట్‌ల కారణంగా రైతులు ఏ విధంగానూ ఇబ్బంది పడరని మంత్రి స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, రైతుల ఖాతాల్లో నేరుగా సకాలంలో చెల్లింపులు, సేకరణ ప్రక్రియ యథావిధిగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ప్రభుత్వంతో నిజాయితీగా పనిచేస్తున్న రైస్ మిల్లర్లకు భయపడాల్సిన అవసరం లేదు. వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. అయితే ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లించే వారు, ఒప్పందాలను ఉల్లంఘించే వారు మాత్రం ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరు," అని మంత్రి స్పష్టం చేశారు.సమావేశంలో పౌరసరఫరాల శాఖ, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ప్రొక్యూర్‌మెంట్, ఫైనాన్స్, లాజిస్టిక్స్, లీగల్, మార్కెటింగ్ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి చివరగా మాట్లాడుతూ, "రైతు చెమటతో పండిన ప్రతి గింజను ప్రభుత్వం ప్రజల సొమ్ముతో కొనుగోలు చేస్తోంది. కాబట్టి ప్రతి గింజకు ప్రభుత్వం కాపలాదారు. ప్రజల ఆస్తిని కాపాడటంలో, ప్రభుత్వ బకాయిలను పూర్తిగా రాబట్టటంలో, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటంలో ఎలాంటి రాజీ ఉండదు" అని స్పష్టం చేశారు. నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కార్యాలయం నుండి విడుదల చేయడమైంది.

## జ్యోత్స్నకు అవకాశం కల్పించాలి

### పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం విజ్ఞప్తి



**వరంగల్, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగానికి చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ వంటేరు రవీందర్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడంతో ఆధారం కోల్పోయిన ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు ఆధ్వర్యంలో పార్ట్‌టైం అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వి. రామచంద్రంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ, డాక్టర్ రవీందర్ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు. కామర్స్ విభాగంలో ప్రస్తుతం పార్ట్‌టైం అధ్యాపకురాలిగా పనిచేస్తున్న రవీందర్ సతీమణి డాక్టర్ జ్యోత్స్నకు డాక్టరేట్‌తో పాటు నెట్, సెట్ అర్హతలు, సుదీర్ఘ బోధనా అనుభవం ఉన్నందున ఆమెకు శాశ్వత ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మరణించిన కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకుల కుటుంబాలకు ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయం నుంచి తగిన సహాయం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలతో విధులు నిర్వహించడం వల్ల అధ్యాపకులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అధ్యాపకుల సంక్షేమంపై ప్రభుత్వం, విశ్వవిద్యాలయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ వి. రామచంద్రం స్పందిస్తూ, పార్ట్‌టైం అధ్యాపకుల విజ్ఞప్తిని వైస్ ఛాన్సలర్‌తో పాటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, డాక్టర్ రవీందర్ కుటుంబానికి సాధ్యమైనంత మేర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ నరేందర్, డాక్టర్ విజయ, డాక్టర్ కవిత, డాక్టర్ నివాస్, డాక్టర్ సుధాకర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధిపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**న్యూఢిల్లీ, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి సంబంధించి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పీఎం గతిశక్తి, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌తో పాటు ఇతర కేంద్ర పథకాల కింద వరంగల్ జిల్లాకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక ఉందా? ఉంటే ఏయే ప్రాజెక్టులు మంజూరయ్యాయి? వాటి ద్వారా జిల్లాకు కలిగే ప్రయోజనాలేమిటో వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దీనికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. జిల్లాలో రవాణా అనుసంధానాన్ని మెరుగుపర్చేందుకు సుమారు రూ.7,843 కోట్ల వ్యయంతో 447 కిలోమీటర్ల మేర మూడు రైల్వే ప్రాజెక్టులు, అలాగే రూ.6,133 కోట్ల వ్యయంతో 185 కిలోమీటర్ల మేర నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులకు ఆమోదం లభించినట్లు తెలిపింది. అదేవిధంగా, పీఎం మిత్ర (గ్రావీ వీ×ు=ూ) పథకం కింద 1,327 ఎకరాల్లో బ్రౌన్‌ఫీల్డ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కోసం సుమారు రూ.1,696 కోట్లు కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ అభివృద్ధికి సంబంధించి కేంద్రం వద్ద ఉన్న ప్రణాళికలు, నిధుల కేటాయింపులు, అమలులో ఉన్న ప్రాజెక్టులపై స్పష్టత కోసమే ఈ ప్రశ్న అడిగినట్లు తెలిపారు. రైల్వే, జాతీయ రహదారులు, టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. వరంగల్‌కు మంజూరైన ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. కేంద్రం ప్రకటించిన అభివృద్ధి పనులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

## జపాన్‌లో అంతర్జాతీయ భూవిజ్ఞాన సదస్సుకు కేయూ ప్రొఫెసర్ మల్లికార్జున రెడ్డి

### దక్షిణ భారత ప్రకాశం ఆల్కలైన్ ప్రావిన్స్‌పై పరిశోధన పత్రం సమర్పణ

**కేయూ క్యాంపస్, 4 ఆగస్టు (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం భూవిజ్ఞాన విభాగాధిపతి ఆచార్య డా. రాగి మల్లికార్జున రెడ్డి జపాన్‌లో ఈ నెల 2 నుంచి 7 వరకు జరుగుతున్న అంతర్జాతీయ భూవిజ్ఞాన సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా "ఫలక అంతర్గత టెక్టానిక్ పరిస్థితుల్లో ఆల్కలైన్ మాగ్మాల పరిణామాన్ని నియంత్రించే ప్రక్రియలు – దక్షిణ భారతదేశంలోని ప్రకాశం ఆల్కలైన్ ప్రావిన్స్ ఆధారంగా ఒక అధ్యయనం" అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. ఇందుకోసం ఆయన జపాన్‌కు బయలుదేరి వెళ్లారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాన్ని సమర్పిస్తున్న ఆచార్య డా. రాగి మల్లికార్జున రెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, బోధన, బోధనేతర సిబ్బంది, భూవిజ్ఞాన విభాగ అధ్యాపకులు, పరిశోధకులు, పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉమ్మడి వరంగల్ ఆరోగ్య మౌలిక వసతులపై మంత్రుల సమీక్ష

### సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎంజీఎం, కాకతీయ మెడికల్ కాలేజీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనుల వేగవంతంపై చర్చ

### వరంగల్‌ను అత్యాధునిక వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**హైదరాబాద్, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు చేపడుతున్న ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి పనులపై అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, కడియం శ్రీహరి, నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతి, ఎంజీఎం ఆసుపత్రి, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కళాశాల, వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రితో పాటు ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, ప్రజలకు మెరుగైన వైద్య సేవల అందుబాటుపై సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా వరంగల్‌ను అత్యాధునిక వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, బెడ్ల సంఖ్య పెంపు, వైద్య సిబ్బంది అవసరాలు, రోగులకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు.

## డా. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలకు అధిక సంఖ్యలో హాజరుకావాలి

### ఆగస్టు 6న కేయూ బీసీ సెల్ కార్యాలయంలో నిర్వహణ

### రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం

**కేయూ క్యాంపస్, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సిద్ధాంతకర్త డా. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఆగస్టు 6వ తేదీ ఉదయం 10.00 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ సెల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సర్క్యులర్‌లో తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన డా. కొత్తపల్లి జయశంకర్ సేవలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని నివాళు లర్పించాలని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కోరారు.



# డ్రగ్ ఫ్రీ క్యాంపస్ లక్ష్యంగా కేయూ కార్యాచరణ





**మై భారత్ పోర్టల్‌లో విద్యార్థుల నమోదు,**
**యూత్ రెడ్‌క్రాస్ ఏర్పాటుకు చర్యలు**
**వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి**

**హైదరాబాద్, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మై భారత్ పోర్టల్, యూత్ రెడ్‌క్రాస్ ఏర్పాటు, నషా ముక్త్ భారత్ అభియాన్ అమలులో విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంపై జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని ఉత్తర తెలంగాణ 12 జిల్లాల్లో సుమారు 1.50 లక్షల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, 356 ఎన్ఎస్ఎస్ యూనిట్లలో 35,600 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందిస్తున్నారని ఆయన వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా సీనియర్ అధ్యాపకులు, పోలీసు శాఖ, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని పూర్తిస్థాయి డ్రగ్ ఫ్రీ క్యాంపస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యూత్ రెడ్‌క్రాస్ ఏర్పాటు కోసం త్వరలోనే నోడల్ అధికారులను నియమించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు ఇతర విద్యార్థులను కూడా మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాల వివరాలను రాష్ట్ర గవర్నర్‌కు వివరించినట్లు ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత తెలంగాణే లక్ష్యం

**ప్రముఖ వైద్యుడు డా. విక్రాంత్ ఠాకూర్‌తో మంత్రి**
**కొండా సురేఖ విస్తృత చర్చ**
**పర్యావరణ పరిరక్షణపై సమగ్ర కార్యాచరణకు సిద్ధం**

**హైదరాబాద్, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**





ప్లాస్టిక్ రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక చర్యలు చేపడుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ప్రముఖ వైద్యుడు డా. విక్రాంత్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా రాష్ట్రంలో ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి, జీవవైవిధ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్న నేపథ్యంలో దానిని నియంత్రించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై మంత్రి సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని దశలవారీగా తగ్గిస్తూ, పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ కాలుష్య నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరంపై చర్చ జరిగింది. పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వ బాధ్యతగా మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా మార్చే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, వస్త్ర సంచులు, జనపనార, కాగితం, వెదురు వంటి ప్రకృతి అనుకూల పదార్థాల వినియోగాన్ని విస్తరించడం ద్వారా ప్లాస్టిక్‌పై ఆధారపడే పరిస్థితిని తగ్గించవచ్చని అభిప్రాయపడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు చేపడితే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, విద్యార్థులు భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చర్చించారు. ప్రజారోగ్యం, పర్యావరణ ఆరోగ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నందున ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయాలని అభిప్రాయపడ్డారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, రీసైక్లింగ్ వ్యవస్థ బలోపేతం, ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి కార్యాచరణను మరింత వేగవంతం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని స్వచ్ఛందంగా తగ్గించి పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత తెలంగాణను అందించాలంటే ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. ప్లాస్టిక్ రహిత తెలంగాణ సాధనపై గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో కూడా చర్చించి, రాష్ట్రంలో ప్లాస్టిక్ వినియోగాన్ని దశలవారీగా పూర్తిస్థాయిలో నియంత్రించే దిశగా అవసరమైన విధానపరమైన చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజా ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తోందని, కాలుష్య రహిత, పరిశుభ్రమైన తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక వర్గాలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్లాస్టిక్ రహిత తెలంగాణ లక్ష్యాన్ని త్వరితగతిన సాధించవచ్చని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి: ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి

**హన్మకొండ, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**





ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి ఆదేశించారు. మంగళవారం ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, మందుల నిల్వలు, పరిశుభ్రత, రోగులకు అందుతున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, ప్రతిరోజూ చికిత్స పొందుతున్న రోగుల సంఖ్యపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. తదనంతరం ఆరోగ్య స్వస్థత కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశమైన కలెక్టర్, ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన సాధారణ ప్రసవాలు, గర్భిణులకు అందుతున్న వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలకు ప్రోత్సహించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అవసరం లేని సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబాలపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగడానికి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరింత చొరవతో పనిచేయాలని ఆదేశించిన ఆయన, ఈ విషయంలో అత్యుత్తమంగా పనిచేసిన వారికి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తామని వెల్లడించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వర్తించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూముల రీ-సర్వే వేగవంతం చేయాలి

**సర్వే షెడ్యూల్‌ను ముందస్తుగా**
**రైతులకు తెలియజేయాలి: ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి**

**హన్మకొండ జిల్లా/ఐనవోలు, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, సర్వే షెడ్యూల్‌ను ముందుగానే రైతులకు తెలియజేసి వారి సహకారంతో పనులు చేపట్టాలని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐనవోలు మండలం పంథిని గ్రామంలో భూములు కొలతల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎన్ని ఎకరాల్లో రీ-సర్వే పూర్తయిందో, రోజువారీగా ఎంత విస్తీర్ణంలో సర్వే నిర్వహిస్తున్నారో, ఎన్ని రోవర్ పరికరాలతో సర్వే చేపడుతున్నారో సర్వేయర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ రైతులతో మాట్లాడిన కలెక్టర్, రీ-సర్వే పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం గ్రామంలో రెండు సర్వే బృందాలు పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సర్వే బృందం రోజుకు కనీసం 75 ఎకరాల భూమిని రీ-సర్వే చేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. సర్వే ప్రారంభానికి ముందే కార్యాచరణ రూపొందించి, ఆయా ప్రాంతాల రైతులకు తేదీలు, సమయాలపై ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు. రైతుల సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిరోజూ రీ-సర్వే నిర్వహిస్తే నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. సర్వే పనుల్లో వేగంతో పాటు నాణ్యతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ-సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో భూములు కొలతల శాఖ సహాయ సంచాలకులు నూర్ సింగ్, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, సర్వేయర్ సూరజ్ కుమార్, జీపీవో శ్రీకాంత్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీల నివారణకు అప్రమత్తంగా ఉండాలి: వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

**వరంగల్, 4 ఆగస్టు 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన పలు జాగ్రత్తలను వెల్లడించారు. వాహనాన్ని పార్క్ చేసే సమయంలో స్టీరింగ్ లాక్, హ్యాండిల్ లాక్‌తో పాటు అవసరమైతే డిస్క్ లాక్ లేదా చైన్ లాక్ ఉపయోగించాలని సూచించారు. రాత్రి వేళల్లో లేదా ఎక్కువసేపు వాహనాన్ని నిలిపివేయాల్సి వస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన, తగినంత వెలుతురు ఉన్న ప్రాంతాల్లోనే పార్క్ చేయాలని తెలిపారు. వాహనంలో తాళం చెవిని ఉంచి వెళ్లరాదని, స్పేర్ కీని కూడా వాహనంలో దాచి పెట్టవద్దని హెచ్చరించారు. వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరం లేదా యాంటీ-థెఫ్ట్ అలారం అమర్చుకోవడం ద్వారా చోరీలను నిరోధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ), ఇన్సూరెన్స్, ఇంజిన్ నంబర్, ఛాసిస్ నంబర్ వంటి వివరాలను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. వాహనాల చుట్టూ అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100/112కు సమాచారం అందించాలని కోరారు. వాహనం చోరీకి గురైనట్లు తెలిసిన వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసే ముందు వాటి పత్రాలు, యాజమాన్య వివరాలు, పోలీసు రికార్డులను తప్పనిసరిగా పరిశీలించాలని కమిషనర్ సూచించారు. ప్రతి ఒక్కరూ వాహన భద్రతను తమ బాధ్యతగా భావించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా వాహన చోరీకి కారణమవుతుందని కమిషనర్ ఎన్. శ్వేత పేర్కొన్నారు. ప్రజలు పై సూచనలను తప్పనిసరిగా పాటించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా నేరాల నియంత్రణలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలకు శాశ్వత గుర్తింపు కల్పించాలి

**ప్రభుత్వ వైద్య కళాశాల, వరంగల్ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టాలని**
**కేయూ జేఏసీ డిమాండ్**

**నర్సంపేట, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని కేయూ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నల్లబెల్లి గ్రామంలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదో రోజు సంతాప కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన అనంతరం కేయూ జేఏసీ చైర్మన్ డా. సాదు రాజేష్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, కేయూ పాలకమండలి సభ్యుడు డా. చిర్రా రాజు, జేఏసీ నాయకుడు జోరిక రమేష్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన విశేషంగా కృషి చేశారని, ఆ సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలకు పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టాలని, ఆయన కుటుంబానికి రూ.10 కోట్ల ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే వరంగల్‌లో ప్రతిపాదిత నూతన విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు పాకాల చెరువు బండ్‌పై కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను చిరస్థాయిగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకుని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఫిరోజ్ పాషా, డా. వి.ఎస్. యాకుబ్ రెడ్డి, డా. నాగరాజు పటేల్, నలిగంటి శరత్, డా. భైరపాక ప్రశాంత్, లంక రాజగోపాల్, రామూర్తి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష





**మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హైద్రాబాద్/వరంగల్,4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు చేపడుతున్న వైద్య ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి పనులపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన హైదరాబాద్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. సమావేశంలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతి, ఎంజీఎం ఆసుపత్రిలో వైద్య సేవల విస్తరణ, వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, వైద్య మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అలాగే ఆసుపత్రులకు అవసరమైన అదనపు నిధుల మంజూరు, మందుల లభ్యత, వైద్య పరికరాల ఏర్పాటు, వైద్యులు మరియు సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల బలోపేతం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని దశలవారీగా బలోపేతం చేసి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజారోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన ఆరోగ్య మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, డీఎంహెచ్‌వోలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని, వివిధ విభాగాల్లో కొనసాగుతున్న పనుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, మిగిలిన పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలు, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఎలాంటి రాజీ లేకుండా పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ప్రతి దశను పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, సీపీఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకే ఎరువుల విక్రయం - భూసేకరణ వేగవంతం చేయాలి

**రెండు కీలక అంశాలపై హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి ఆదేశాలు**





**హన్మకొండ, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని, అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఆయన ఐనవోలులో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు కలెక్టరేట్‌లో గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఐనవోలు మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఎన్. రవి, డీఏపీ, యూరియా తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. దుకాణ యజమాని తిరుపతిని ఎరువులు, విత్తనాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఇప్పటివరకు ఎన్ని యూరియా బస్తాలు విక్రయించారు, వాటి రికార్డులు ఎలా నిర్వహిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని స్పష్టం చేశారు. రైతులకు యూరియా, ఇతర ఎరువులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ విక్రమ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సునీల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ పురోగతిపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ మండలాల పరిధిలో భూసేకరణ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూసర్వే పనులను తక్షణమే పూర్తి చేయాలని, తహసీల్దార్లు, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేలేరు మండలంలోని రెండు గ్రామాల్లో సబ్‌డివిజన్ రికార్డులను వారం రోజుల్లో పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఇప్పటికే సర్వే పూర్తయిన భూములకు సంబంధించిన అవార్డు ఎంక్వయిరీని పది రోజుల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, సాగునీటిపారుదల శాఖ డీఈ చైతన్య, భూములు కొలతల శాఖ ఏడీ నూర్ సింగ్, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ మండలాల తహసీల్దార్లు రాజేష్, కోమి, భావ్ సింగ్, సర్వేయర్ కవితతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో హనుమకొండ జిల్లా అగ్రస్థానంలో నిలవాలి: డీఈఓ ఎల్.వి. గిరిరాజ్ గౌడ్



**హసన్‌పర్తి, 4 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

విద్యారంగంలో హనుమకొండ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ప్రధానోపాధ్యాయుడు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ అన్నారు. హసన్‌పర్తి మండలంలోని స్కిల్ స్టార్క్ ఇంటర్నేషనల్ స్కూల్లో మూడు రోజులపాటు నిర్వహించిన రెండో విడత ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ, పర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండెక్స్ (పీజీఐ)లో హనుమకొండ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపడం ప్రతి ప్రధానోపాధ్యాయుడి లక్ష్యంగా ఉండాలని సూచించారు. పాఠశాలలు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన, ప్రతి విద్యార్థి అవసరాన్ని బాధ్యతగా తీసుకుని నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించి మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, పాఠశాల అవసరాలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతి పాఠశాల మెరుగైన పనితీరు కనబరిస్తే హనుమకొండ జిల్లాను పీజీఐలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడం సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గుణాత్మక విద్య సమన్వయ అధికారి డా. బి. మన్మోహన్, మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఇన్‌చార్జి సుమాదేవి, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ ప్రధానోపాధ్యాయులు వేణు ఆనంద్, వెంకటరమణారెడ్డి, మధు, బద్దం సుదర్శన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు చర్యలు

**జాగిలంతో పాన్‌షాపులు, కిరాణా దుకాణాల్లో తనిఖీలు**

**రాజన్న సిరిసల్ల,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్) :**

రాజన్న సిరిసల్ల జిల్లాలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పకడ్బందీ చర్యలు నిర్వహిస్తున్నట్లు నార్కోటిక్ పోలీసులు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పలు కిరాణా దుకాణాలు, పాన్ డబ్బాల్లో నార్కోటిక్ జాగిలంతో మంగళవారం తనిఖీ చేశారు. డ్రగ్స్, గంజాయి క్రయ, విక్రయాలపై పోలీసులకు వివరాలు తెలపాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ లు వంటి ప్రజా రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్ దెబ్బతింటుందని పేర్కొంటూ, వాటి దుష్పరిణామా లపై ప్రజలు, విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్ లైన్ 8712671111కు తెలియ జేయాలని కోరారు. వివరాలు తెలిపిన వారి సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

## వరంగల్ పశ్చిమ వైద్యాభివృద్ధికి మంత్రి దామోదర్ రాజనరసింహను కలిసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కాజీపేటలో 30 పడకల ఆసుపత్రి, జీఎంహెచ్ భవనం, టీబీ ఆసుపత్రి అభివృద్ధికి ప్రతిపాదనలు - సానుకూలంగా స్పందించిన మంత్రి**



**హైదరాబాద్,4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య సేవలను బలోపేతం చేసేందుకు అవసరమైన పలు అభివృద్ధి ప్రతిపాదనలను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ దృష్టికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీసుకెళ్లారు. హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం మంత్రి దామోదర్ రాజనరసింహను కలిసి వినతిపత్రాన్ని సమర్పించిన నాయిని రాజేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్య సదుపాయాల విస్తరణ, ఆధునీకరణకు సంబంధించిన పలు కీలక అంశాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, యశస్విని రెడ్డి పాల్గొన్నారు. కాజీపేటలో నూతనంగా 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయాలని, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (జీఎంహెచ్) భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలుకు అదనపు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే టీబీ ఆసుపత్రికి నూతన భవనం, కొత్త అంబులెన్స్, ఆధునిక ఎక్స్-రే యంత్రాన్ని మంజూరు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై మంత్రి దామోదర్ రాజనరసింహ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

## టీ కోసం వెళ్లొచ్చే సరికి ఇంట్లో దొంగతనం

**నిజామాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్) :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి అనంతరం తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంటి యజమాని అర్ధరాత్రి సమయంలో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి వచ్చేసరికి దొంగతనం జరిగినట్లుగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మూడో టౌన్ ఎస్ఐ హరిబాబు కథనం ప్రకారం.. నిజాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన సాయి అనే వ్యక్తి సోమవారం రాత్రి 12 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి రైల్వే స్టేషన్ వద్ద టీ తాగేందుకు వెళ్లాడు. తిరిగి గంట తర్వాత ఒకటింటికి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లోని వస్తువులన్నీ చిందరమందరంగా ఉండడంతో రెండు గంటల సమయంలో తనకు ఫోన్ చేశాడు. ఘటనా స్థలానికి వెళ్లి చూడగా మూడు తులాల బంగారం దొంగతనం జరిగినట్లు బాధితుడు వెల్లడించాడు. ఘటనా స్థలాన్ని నగర సీఐ శ్రీనివాస్ రాజ్ పరిశీలించి క్లూస్ టీం తో ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహిస్తున్నట్లుగా ఎస్ఐ హరిబాబు వెల్లడించారు.

# గోపాలపురం చెరువు పూడికతీతపై సమగ్ర విచారణ జరపాలి






**రాత్రివేళల్లో భారీగా మొరం తరలింపుపై ప్రజల్లో అనుమానాలు**

**జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి**

**హనుమకొండ, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా గోపాలపురం గ్రామ చెరువులో జరుగుతున్న పూడికతీత పనులపై జిల్లా స్థాయి విచారణ చేపట్టి అక్రమాలు ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. చెరువులో జరుగుతున్న పూడికతీత పనులు పారదర్శకంగా లేవని, ప్రతిరోజూ రాత్రి వేళల్లో పెద్ద సంఖ్యలో టిప్పర్ల ద్వారా మొరం తరలిస్తున్నట్లు ఆరోపించారు. స్థానికుల సమాచారం ప్రకారం రోజుకు సుమారు 200 ట్రిప్పుల వరకు మొరం తరలిస్తున్నారని పేర్కొన్నారు. మొరం ఎక్కడికి తరలిస్తున్నారు, ఏ శాఖ అనుమతులతో పనులు నిర్వహిస్తున్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంత లోతు వరకు మాత్రమే పూడికతీతకు అనుమతి ఉంది, ప్రస్తుతం ఎంత లోతు వరకు తవ్వకాలు చేపడుతున్నారు, తవ్విన మొరం పరిమాణాన్ని ఏ విధంగా లెక్కిస్తున్నారు వంటి అంశాలపై ప్రజలకు ఎలాంటి స్పష్టత లేదని వినతిలో పేర్కొన్నారు. రాత్రి వేళల్లోనే భారీ స్థాయిలో తవ్వకాలు కొనసాగుతుండటంతో ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతున్నాయని, సంబంధిత శాఖల అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, నీటిపారుదల, గనులు-భూగర్భశాఖ తదితర సంబంధిత శాఖల అధికారులతో సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి, పనులకు సంబంధించిన అన్ని అనుమతులు, కొలతలు, రికార్డులు, మొరం తవ్వకం, రవాణా వివరాలను పరిశీలించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విచారణ వివరాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం

**7న నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసనలు**

**12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు**

**ఉపాధ్యాయ సంఘాల జెఏసి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):**

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించింది. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యూఎస్‌పీసీ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిమాండ్ల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యూఎస్‌పీసీ నిర్ణయించింది. ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, పీఆర్‌సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యూఎస్‌పీసీ పిలుపునిచ్చింది. ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండం, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యా రంగానికి 15శాతం నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపునకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యూకేజీ కే పరిమితం చేశారని, ప్రీ ప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12 గంటల వరకే నడపాలి. కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12 తర్వాత తమ పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని వారు వాపోయారు. ప్రాథమిక విద్యకు అవరోధంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డీఈవో, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఈవో, అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలని, పీవో 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజీ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను సబ్జెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బీసీ, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్, ఎయిడెడ్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, జీవో 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (ఆం), పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను ప్రతినెలా రూ. 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చావ రవి, ఏ వెంకట్(టీఎస్ యూటీఎఫ్), సీహెచ్ అనీల్ కుమార్, ఎన్ తిరుపతి(టీపీటీఎఫ్), ఎం సోమయ్య, టీ లింగారెడ్డి(డీటీఎఫ్), కొమ్ము రమేష్ (బీటీఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ, ఎస్టీ టీఎఫ్), ఎస్ హరికిషన్ (టీటీఏ), బీ కొండయ్య (ఎంఎస్‌టీఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ, ఎస్టీ యూఎస్) పాల్గొన్నారు.

# అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

**డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు**

**రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):**

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# పెద్ది మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**కత్తెరపల్లి దామోదర్**



**నల్లబెల్లి, 4 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యుడు దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదో రోజు సంతాప కార్యక్రమం సందర్భంగా మంగళవారం నల్లబెల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు, కేయూజేఏసీ ఛైర్మన్ కత్తెరపల్లి దామోదర్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఉద్యమకారుడి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మాజీ జెడ్పీటీసీ ఆకుల శ్రీనివాస్, ఉద్యమ నాయకుడు యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సముద్రాల శ్రావణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది: కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):**

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

# కాళోజీ వర్సిటీలో కన్వీనర్ కోటా మెడికల్ సీట్లు

**వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు నేడు అవకాశం**

**వరంగల్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 12 సాయంత్రం 6 గంటల వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, అర్హతలు, రిజర్వేషన్లు, అవసరమైన ధ్రువపత్రాలు, నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. పూర్తి వివరాలు, సమాచారం కోసం వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరింది. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పకుండా అప్‌లోడ్ చేయాలి. నమోదు ప్రక్రియ ఒక్కసారి మాత్రమే ఉంటుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌కు మళ్లీ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేస్తారు. అనంతరం వెబ్ ఆప్షన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్, సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చేటప్పుడు కళాశాలల ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది.

# ఇష్టారాజ్యంగా నీటి పన్ను వసూళ్లు

ఖమ్మం,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):వైరా మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా వసూలు చేస్తున్న మంచినీటి పన్నుల బకాయిలు ఎలాంటి తీర్మానం లేకుండా సిబ్బంది ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి, తిరుపతి, శివకుమారి, చిలక చిన్న కోటయ్య, కిన్నెర కృష్ణ, మాదిరిని సునీత, దుర్గాప్రసాద్, నల్లమోతు శైలజ, జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర్నుండి సుమారు 8 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంచినీటి పనులు వసూళ్లు జరగలేదని, కానీ వైరా మున్సిపాలిటీ పరిధిలో సిబ్బంది మూడు సంవత్సరాల బిల్లును ఒకేసారి వసూలు చేస్తూ సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతున్నారన్నారు. దీన్ని అరికట్టేందుకు మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి ఆన్‌లైన్ బిల్లులు లేకుండా కేవలం ఆఫ్ లైన్ ద్వారా బిల్లులు వసూలు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కనీసం కౌన్సిల్ తీర్మానం లేకుండా త్రాగునీటి బిల్లులు ఎలా వసూలు చేస్తారని కమిషనర్‌ను వారు ప్రశ్నించారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ.. ఆన్‌లైన్ బిల్లులు వచ్చేవరకు సిబ్బంది తాగునీటి బిల్లులు వసూలును తాత్కాలికంగా నిలిపివేస్తారని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో కౌన్సిల్ సమావేశం నిర్వహించి తీర్మానం ప్రతిపాదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దెల రవి, అప్పం సురేష్, పట్టణ మహిళా మాజీ అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem



# కొబ్బరిపాల టీతో ఆరోగ్యం





కొబ్బరి పాలతో చేసే టీ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో.. ఈ టీని తయారు చేసే విధానం ఏమిటో తెలుసుకుందాం.

టీలో ఎన్నో వైరైటీలు ఉన్నాయి. మిల్క్ టీ, లెమన్ టీ, గ్రీన్ టీ , బ్లాక్ టీని వీటి గురించి మనకు తెలుసు. ఇంట్లో తయారు చేసుకుంటాం. లేదంటే టీ స్టాల్‌కి వెళ్లి తాగుతాం. కానీ మీరెప్పుడైనా కొబ్బరి పాల టీ తాగారా? మీకు దీని గురించి తెలియకుంటే.. మేం చెబుతాం. ఖచ్చితంగా ఒకసారి తాగి చూడండి. ఆ తర్వాత పదే పదే తాగుతారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. మిల్క్ టీ కంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. సాధారణంగానే కొబ్బరి పాలు చాలా ఆరోగ్యకరమైనవి. అందువల్ల వాటితో టీ తయారు చేసి తాగితే ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదు. ఎండాకాలంలో కొబ్బరి నీళ్లు తాగడం చాలా ఆరోగ్యకరం. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. డీహైడ్రేషన్ సమస్యను తగ్గిస్తుంది. మరి కొబ్బరి పాలతో చేసే టీ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో.. ఈ టీని తయారు చేసే విధానం ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.

## కొబ్బరి పాల టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:

ప్రెస్‌వైర్ 18.కామ్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం.. కొబ్బరి పాలను గ్రీన్ లేదా బ్లాక్ టీతో కలిపి తయారు చేసిన కెఫిన్ కలిగిన పానీయమే కొబ్బరి టీ. కొబ్బరిని ఎక్కువగా పండించే ఉష్ణమండల ప్రాంతాలలో నివసించే ప్రజలు ఈ పానీయాన్ని తయారు చేస్తారు. కొబ్బరి పాలలో సంతృప్త కొవ్వు పుష్కలంగా ఉంటుంది. ఇందులో లారిక్ యాసిడ్, మెగ్నీషియం, ఐరన్, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ మొదలైనవి అధిక స్థాయిలో ఉంటాయి. అందువల్ల కొబ్బరి టీ తాగితే ఆరోగ్యానికి మంచిది.

మాంసానికి బదులుగా ఇవి తింటే గుండె జబ్బులు దూరం.. తెలుసుకోండి



మీరు కొబ్బరి పాల టీకి గ్రీన్ టీ బ్యాగ్‌లను కలిపినప్పుడు.. అందులో పాలీఫెనోలిక్ సమ్మేళనాలు, ఇతర క్రియాశీల పదార్థాలు కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. ఆయుర్వేదంలో కొబ్బరి పాలను ఎన్నో పోషక విలువలు కలిగినవిగా పరిగణిస్తారు. ఇందులో హైపర్లిపిడెమిక్‌ను సమతుల్యం చేసే మూలకాలు ఉంటాయి. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల ఇది చర్మానికి మేలు చేస్తుంది. చర్మం నిగారింపును సంతరించుకుంటుంది. కొబ్బరి టీ తాగితే యవ్వనం పెరుగుతుంది. దీర్ఘకాలం పాటు అందాన్ని కాపాడుతుంది. మీరు ఒకవేళ బరువు తగ్గాలని భావిస్తుంటే.. కొబ్బరి పాల టీ తాగండి. కొబ్బరి నీళ్లలాగే ఈ టీ కూడా బరువు తగ్గడంలో దోహదపడుతుంది. బరువు పెరగడానికి కారణమయ్యే కొవ్వును నాశనం చేసే గుణాలు కొబ్బరిలో పుష్కలంగా ఉన్నాయి. అలాగే ఇందులో ఉండే క్యాలరీలు కూడా చాలా తక్కువ. నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గడానికి ఇది సాయపడుతుంది.

ఒక పరిశోధన ప్రకారం.. కొబ్బరిలో ఉండే హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్, లారిక్ యాసిడ్‌లు అధిక రక్తపోటు, కరోనరీ హార్ట్ డిసీజ్ నుండి మిమ్మల్ని రక్షిస్తాయి. అందుకే కొబ్బరి పాలు టీ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

కొబ్బరి పాల టీ రోగనిరోధక శక్తిని పెంచడంలో




కూడా సహాయపడుతుంది. కరోనా సమయంలో చాలా మంది నిపుణులు కరోనావైరస్ నుంచి రక్షణ పొందడానికి కొబ్బరి నీళ్ళు తాగాలని సూచించారు. కొబ్బరి పాలతో చేసిన టీ తాగడం ద్వారా కూడా మీరు రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

## కొబ్బరి పాల టీ తయారీ విధానం:

కొబ్బరి పాల టీ తయారీ కోసం మీకు 3 గ్రీన్ టీ బ్యాగ్‌లు, 1 కప్పు కొబ్బరి పాలు, 4 కప్పుల నీరు, 2 టేబుల్ స్పూన్ల క్రీమ్, వైట్ లేదా బ్రౌన్ షుగర్ అవసరం అవుతాయి. ముందుగా టీ పాట్‌లో 4 కప్పుల నీటిని మరిగించండి. అందులో గ్రీన్ టీ బ్యాగ్స్ వేయండి. ఇప్పుడు ఒక కప్పు కొబ్బరి పాలు, మీగడ వేసి బాగా మరిగించాలి. ఆ తర్వాత కాసేపటికి గ్రీన్ టీ బ్యాగ్‌లను తొలగించండి. అనంతరం మీ రుచికి తగ్గట్టుగా చక్కెరను వేసి.. బాగా కలపండి. అంతే.. టేస్టీ అండ్ హెల్తీ.. కోకోనట్ మిల్క్ టీ రెడీ. ఈ టీని రెగ్యులర్‌గా తాగడం వల్ల మీ ఆరోగ్యం ఎంతో మెరుపడుతుంది.